## వరద బాధితులను గుర్తించడంలో ప్రభుత్వం విఫలం

**- బిఆర్ఎస్ నాయకులు రంగాపురం బాలకృష్ణ గౌడ్**



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 17:** తిరుమలాయ పాలెం మండలం రాజారం గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దాదాపు 20 కి పైన ఇండ్లు వరద తాకిడికి గురై ఇళ్లలోకి నీళ్లు వచ్చి వడ్లు, బియ్యం మరియు సామాన్లు తడిచి ఆర్థికంగా నష్టపోయారు, కానీ ప్రభుత్వం మరియు స్థానిక శాసనసభ్యులు ప్రకటించిన అర్హుల జాబితాలో రాజారం గ్రామం నుంచి ఐదుగురు లబ్ధిదారులను ఎంచుకోవడం ఆశ్చర్యం కలిగించింది అలాగే మండలంలో కూడా ఇలాగే జరిగిందని తెలుస్తుంది కావున మల్లి విచారణ చేసి అర్హులైన అందరి లబ్ధిదారులకు ప్రభుత్వపరంగా సహాయం అందించాలని బిఆర్ఎస్ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.ద

## తోటి ఆటో డ్రైవర్ కుటుంబానికి చేయూతగా నిలిచిన ఆటో డ్రైవర్ యూనియన్



**తొలి అక్షరం/పర్వతగిరి, సెప్టెంబర్ 18:** పర్వతగిరి మండలం గుంటూరు పల్లి (సోమారం )గ్రామ నివాసి ఇటీవల అనారోగ్యం తో మృతి చెందిన తాటికాయల బాబు కుటుంబానికి పరామర్శించి ఆటో యూనియన్ తరపున 100-కేజీల బియ్యాన్ని అందజేసినరు యూనియన్ అధ్యక్షులు దేవరాజ్ మాట్లాడుతూ మనతో కలిసి ఇన్ని రోజులు ఆటో నడిపి కుటుంబాన్ని పోషించుకున్న బాబు ఈ రోజు మనతో లేకపోవడం బాధాకరం వారి కుటుంబాన్ని ఆ దేవుడు మనో నిబ్బరం ప్రసాదించాలని బాబు ఆత్మకు శాంతి కలగాని కోరుకుంటున్నాము అని గత జ్ఞాపకాలు నెమరువేసుకున్నారు. ఈ కార్యక్రమం లో ఆటో యూనియన్ సభ్యులు గొల్లపెల్లి వెంకన్న రాపాక రమేష్, కత్తి శ్రీనివాస్ ఎండి అన్వర్ యస్ కే బాబూమియా జంగిలి అశోక్ ఎండి సోని అహ్మద్ ఎస్ కే అక్బర్ పాషా ఎండి నజీర్ నర్మేట్ట రవి ఎండి కరీం తదితరులు పాల్గొన్నారు.

## ఓం సాయి భక్త బృందం ఆధ్వర్యంలో గణనాథుడు నిమజ్జనం

**- వాడవాడనా గణపతి వేడుకలు**

**- మహిళలు కోలాటంతో ఊరేగింపు**





**తొలి అక్షరం/నర్సింహులపేట, సెప్టెంబర్ 18:** మండలంలోని హై స్కూల్ సెంటర్ వద్ద ఓం సాయి భక్తబృందం ఆధ్వర్యంలో నిమజ్జనానికి తరలి వెళ్తున్న సందర్భంగా మహిళలు గణనాథునికి మంగళ హారతులతో స్వాగతం పలుకుతూ గణపతి మండప నిర్వా కులను అభినందించి ప్రోత్సహించడం జరిగింది. నియమ నిష్ఠలతోపూజలు చేసినిమజ్జనం ప్రశాంతంగా చేయాలనిప్రతి ఒక్కరికి ఆ గణనాథుని కృపా కటాక్షాలు అందాలని, పెద్ద ఎత్తున తరలి వెళ్తున్న గణనాథునికి స్వాగతం పలికారు. గడ్డం వెంకన్న, గౌని ఉపేందర్, మంద ఉప్పలయ్య, పోలేపల్లి బక్కిరెడ్డి, మంద సాయి, సుంకరి భరత్, మంద ఉదయ్, గణేష్, గౌని యాదగిరి, సురేష్, శ్రీనివాస్, మంద సందీప్, వేణు,గౌని రోహిత్, తదితరులు పాల్గొన్నారు.



## పాలకుర్తి దివ్యంగుల అధ్యక్షురాలు శివరాత్రి సుగుణ ఆధ్వర్యంలో గణపతి నిమజ్జనం



**తొలి అక్షరం/పెద్దవంగర, సెప్టెంబర్ 18:** మండలంలోని వడ్డేకొతపెల్లి గ్రామంలో పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హన్మాండ్లు ఝన్సీ రాజేందర్ రెడ్డి నియోజకవర్గం శాసనసభ్యులు మామిడాల యశశ్విని రెడ్డి దీవెనలతో గ్రామం లొ నిర్వహించిన 11రోజుల గణపతి నవరాత్రులు పూజలు నిర్వహించిన శివరాత్రి సుగుణ మాట్లాడుతూ ఈరోజుతో 11రోజులు గణపతి పూజలు నిర్వాహించి నిమజ్జనం చేయడం నేను వికలాంగురాలు అయినా కూడా నాకు అభగవంతుడు నాకు ఇచ్చిన అజ్ఞాతో ఇలాంటి పూజలు మరిన్నో జరుపుకోవాలని పాలకుర్తి నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నాను అన్నారు ఈకార్యక్రమంలొ సహకారం అందించిన ఓర్సు ఎల్లయ్య.మద్దెల సురేష్. తాటిపములు సాయి. శివచరణ్. మద్దెల శోభన్. శంకర్. సాయి.గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు అండగా మరిపెడ మండల ఫాస్టర్స్..



**తొలి అక్షరం/మరిపెడ, సెప్టెంబర్ 18:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం లోని ఫాస్టర్స్ పీఎస్ఎమ్ టీం.. ప్రేమ స్వరూపి మినిస్ట్రీ వ్యవస్థాపకులు డా" పాల్ విశ్వనాథం ఆధ్వర్యంలో ఖమ్మం లోని రామన్న పేట,దానివాయిగూడెం,దవస్లాపురం, తదితర కాలనీ లో ప్రకృతి విలయానికి వరదలో ఇండ్లు,వస్తువులు కొట్టుకుపోయి నిరాశ్రయులైన వారికి ప్రేమ స్వరూపి మినిస్ట్రీ వ్యవస్థాపకులు డా"పాల్ విశ్వనాథం ఆదేశాల తో మరిపెడ మండల పాస్టర్స్ 30 కుటుంబాలకు నిత్యావసర వస్తువుల తో కూడిన సామాగ్రి,దుప్పట్లు, వస్త్రాలను మరిపెడ మండల ఫాస్టర్స్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో పాల్గొన్న పాస్టర్స్ పీఎస్ఎమ్,టీమ్ మెంబర్స్ మరిపెడ మండల పాస్టర్స్ ప్రెసిడెంట్ సూరబోయిన దావీదు,దేవ సహాయం,మిఖాయేల్,రాజేష్,ఉపేందర్,శాంతి అమ్మ,ఇమ్మానుయేల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ ఎస్ ప్లాజా ఆధ్వర్యంలో గణేషునికి 11రోజులు పూజలు

**- డోలు వాయిద్యాలు,నృత్య ప్రదర్శనలతో బైలెల్లిన గణేషుడు**

**- అంగరంగ వైభవంగా మహా గణేషుని నిమజ్జన శోభాయాత్ర**

**- గంగమ్మ ఒడికి చేరిన ఘన నాథుడు**



**తొలి అక్షరం/మానుకోట, సెప్టెంబర్ 18:** మానుకోట జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదురు బజారు ఆర్ఎస్ ప్లాజా ఉత్సవ కమిటీ వారి ఆద్వర్యంలో గణేష్ ని సన్నిధిలో 11రోజులు పూజలందుకున్న లడ్డు,పండ్లు, హుండి వేలం వేశారు.ఈ వేలంలో బండి(వేణు)సుదారెడ్డి దంపతులు లడ్డూను 66116/- రూపాయలకు సొంతం చేసుకున్నారు.విఘ్నాలు తొలగించే వినాయకుని సన్నిధిలో ఉన్న లడ్డూ పండ్లు హుండీ సొంతం చేసుకున్న భక్తులను వెఘ్నేశ్వరుడు అన్ని విధాల రక్షగా ఉంటాడని,వారు చేసే వ్యాపారాల్లో,కష్ట సుఖాల్లో వారికి తోడుగా వారికి సిరి సంపదలు కలుగ చేస్తాడు.అనంతరం మహాగణపతి నిమజ్జన శోభాయాత్ర ప్రారంభించారు.11 రోజులు భక్తితో పూజలందుకున్న ఆ మహాగణపతి ఈరోజు డప్పు వాయిద్యాలు నృత్య ప్రదర్శనల మధ్య,భక్త జన సందోహంతో అంగరంగ వైభవంగా గణేష్ మహారాజు గంగమ్మ తల్లి ఒడికి చేరుకున్నారు.ఈ సంధర్భంగా ఉత్సవ కమిటీ వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వినాయక చవితి కనుల పండుగగా చేసుకుంటున్నామని,ప్రతిరోజు భక్తితో పూజలు చేస్తున్నామని, కుంకుమ పూజతో పాటు,అన్న ప్రసాద వితరణ,భక్తులకు నృత్య ప్రదర్శనలతో ప్రోత్సహించుకుంటున్నామని వారికి ప్రోత్సాహక బహుమతులు ఇచ్చినామన్నారు.ఈ కార్యక్రమానికి చిన్నలు,పెద్దలు సహాకరించిన్నారని వారందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియ చేసుకుంటున్నామని అన్నారు.మరిపెడ మండల పరిధిలోనే ఇంత గొప్పగా భక్తి పారవశ్యంతో నిర్వహించెటందుకు ఆర్ ఎస్ ప్లాజా గణేష్ ఉత్సవ కమిటీ వారందరు చాలా శ్రమించామని అన్నారు.ఇంత కనుల పండుగగా గణనాథుని ఉత్సవాలను జరుపుకునేటందుకు సహకరించిన భక్తులందరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ ప్లాజా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణకు నిజమైన వారసులు" కమ్యూనిస్టులు"

**- సిపిఐ మండల కార్యదర్శి బైస స్వామి...**





**తొలిఅక్షరం/నెల్లికుదురు,సెప్టెంబర్ 18:**తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భూస్వాముల భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిందని,తెలంగాణకు నిజమైన వారసులు కమ్యూనిస్టులే అని సిపిఐ మండల కార్యదర్శి బైస స్వామి అన్నారు.మండలంలోని మునిగలవీడు,బ్రాహ్మణకొత్త పల్లి,నైనాల గ్రామాలలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సందర్భంగా అమరులైన అమరవీరుల స్థూపాలకు పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళ్లులుఅర్పించారు.ఈసందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి బైస స్వామి,కమ్యూనిస్టు సీనియర్ నాయకులు చిర్ర వెంకన్న గౌడ్ లు మాట్లాడుతూ భూస్వాముల రజాకార్ల వెట్టిచాకిరి ఎదిరించి సామాన్య ప్రజల్లో కమ్యూనిస్టు పార్టీ రగిలించిన చైతన్యంతో రైతులు నడిపిన నాటి పోరాటాలు చారిత్రాత్మకమైన వని అన్నారు.నాటి పోరాటాల వల్ల 10 లక్షల ఎకరాల భూములకు పేదలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టులకు దక్కిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆపోరాటాలలో కామ్రేడ్ పి.సుందరయ్య ,కా:రావినారయణ రెడ్డి,కా: షేక్ బందగి,కా:బద్దం ఎల్లారెడ్డి, మగ్ధం మోహిణుద్దీన్,మల్లు స్వరాజ్యం లాంటి వాళ్ళు విరోచిత పాత్ర పోషించారని గుర్తు చేశారు.ఆర్థిక అసమానతలకు వ్యతిరేకంగా సామాజిక కులవివక్ష కు వ్యతిరేకంగా ఈ పోరాటాలు నేర్పిన అనుభావాలతోనేటి ప్రజలు దేశ సంపదలో సమాన వాటా కొరకు కుల మతాలకు అతీతంగా,కేంద్ర రాష్ట్ర పాలకులు ఇచ్చిన వాగ్దానాల అమలు కోసం పోరాటాలు చేయాలని సూచించారు. ఆనాటి పోరాటాలతో ఎలాంటి సంబంధం లేని,బిజెపి,బిఆర్ఎస్ పార్టీలు సాయుధ పోరాటాలను వక్రీకరించాలని చూస్తున్నాయని ఈలాంటి కుట్రలను తిప్పికొట్టాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి తూటివెంకట్ రెడ్డి,చిర్ర సత్యనారాయణ నీలం తిర్మలేష్ ,శ్యముల్ నలమాస మహేష్,వర్రే వెంకన్న, శ్రీరాం వెంకటేశ్వర్లు, ఇ.వెంకటయ్య గువ్వ వీరన్న, చిర్ర ఈశ్వరమ్మ,చిర్ర లక్ష్మమ్మ గదరబోయిన పద్మ ,తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

**- మండల పరిధి ఆరోగ్య కేంద్రాల ఆకస్మిక తనిఖీ చేసిన అధికారి నాగేశ్వర్ రావు**





**తొలి అక్షరం/మానుకోట, సెప్టెంబర్ 18:** మానుకోట జిల్లా మరిపెడ మండలంలోని పలు ఆరోగ్య కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నాగేశ్వరావు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న పురుషోత్తమాయ గూడెం,ఎల్లంపేట మరియు చిల్లంచర్ల ఆరోగ్య కేంద్రాలలో,అసంక్రమిక వ్యాధులైన బిపి,షుగర్ పేషెంట్స్ రిజిస్టర్లు వెరిఫికేషన్ చేయడం జరిగింది.అదేవిదంగా ప్రతి నెల ఫాలోప్ చేసి తప్పనిసరిగా ఆన్లైన్ చేయాలని తెలిపారు.ప్రతి ఒక్క రోగికి నెలకు సరిపడా మందులు పంపిణి చేయాలని తెలిపారు.బిపి,షుగర్ అదుపులో ఉన్నపుడే గుండె జబ్బులు,పక్షం వాతం,కిడ్నీ,సమస్యలు రాకుండా కాపాడుకోవచ్చని,ఈ విషయాలను ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియ చేయాలని డాక్టర్లకు సూచించారు.అలాగే వ్యాధులు సంక్రమించకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సూపెర్వైసోర్స్ కృష్ణ,ఆచార్యులు,పల్లె దవాఖాన సిబ్బంది సతీష్,ఉపేంద్ర,ఏ ఎన్ ఎం పద్మ,హుస్సేన్ బీ,మహిబూబ,ఆశ ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డుపై కట్టవేయడంతో నీళ్లు నిలవడంతో దోమల స్వైర వివాహారం

**- పట్టించుకోని గ్రామపంచాయతీ కార్యదర్శి**



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 18:** మండల పరిధిలోని పిండి ప్రోలు గ్రామంలో కోడళ్ళ బజార్లో పిట్టల పాపారావు ఇంటి సమీపంలో కొంతమంది వ్యక్తులు సీసీ రోడ్డుపై మట్టితో కట్ట వేయడంతో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నీరు నిల్వ ఉండడంతో దీంతో దోమలు స్వైర విహారం చేస్తూ ఉండడంతో ఆ ప్రాంతంలో జ్వరాలు బారిన పడుతున్నరని పిండిప్రోలు గ్రామానికి చెందిన పిట్టల పాపారావు ఆరోపించారు ఆ బజార్లో సీసీ రోడ్డుపై గేదెలను కట్టి వేయడంతో వాహనదారులు ఇక్కట్ల గురవుతున్నారు వెంటనే గ్రామపంచాయతీ అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.



# వినాయక నిమజ్జన శోభాయాత్ర

- గంగమ్మ ఒడికి గణేశుడు
- ఆర్ఎస్ ప్లాజా అధ్యక్షుడు రేసు సత్తిరెడ్డి ఆధ్వర్యంలో...
- ఆర్ఎస్ ప్లాజా వినాయక ఉత్సవ కమిటీ సమక్షంలో...






**తొలి అక్షరం/మరిపెడ, సెప్టెంబర్ 18:** మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని ఆర్ఎస్ ప్లాజా నందు నవరాత్రులు పూజలు అందుకున్న గణేశుడు నేడు ఆర్ఎస్ ప్లాజా అధ్యక్షులు రేసు సత్తిరెడ్డి ఆధ్వర్యంలో నిమర్జన కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ ప్లాజా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు అలాగే వివిధ రకాల కళాకారులు కాలనీ సభ్యులు పాల్గొన్నారు అనంతరం గణపతి దేవుడి శోభాయాత్ర ప్రారంభం అయ్యింది ఈ నిమజ్జన శోభాయాత్ర లో పాల్గొన్న కళబృందాలు కర్ణాటక టీం 1. మహిళ తీన్మార్ బ్యాండ్ 2. పురుషుల తీన్మార్ బ్యాండ్ కేరళ టీం 3. తబలా వాయిద్య కళబృందం హైదారాబాద్ టీం అమ్మవారి అవతార కళబృందం వేములవాడ టీం 5.రాజన్న డప్పు వాయిద్యాల కళబృందం ల6. మహిళల కోలాటాల బృందాలు అధిక సంఖ్యలో పాల్గొని గణేశుడి నిమర్జనాన్ని అంగరంగ వైభవంగా పూర్తి చేశారు ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ ప్లాజా గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కేసు సత్తిరెడ్డి మరియు కమిటీ సభ్యులు కాలనీ సభ్యులు అందరూ వివిధ రకాల కళాకారుల బృందాలు పాల్గొన్నారు.

## మత చాంధసవాదం, మత పిచ్చితో కండ్లు మూసుకొని మతిభ్రమించి మాట్లాడుతున్న బీజేపీ పార్టీ

**- కాంగ్రెస్ ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు నరుకుడు వెంకటయ్య**

**తొలి అక్షరం/పర్వతగిరి, సెప్టెంబర్ 18:** రాష్ట్ర అభివృధి, పేదల సంక్షేమం అంటే ఓర్వని బీజేపీ అగ్రవర్ణాలు...నరుకుడు వెంకటయ్యపార్టీ ప్రయోజనం తప్ప పేదల ప్రయోజనం ఎరుగని బిజెపి.దళిత ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు పై బిజెపి నాయకులు అనుచిత వాఖ్యలు చేస్తే దళితుల అగ్రహానికి గురికాక తప్పదు...నరుకుడు వెంకటయ్యతెలంగాణ ప్రాంతంలో ప్రజాపాలన ప్రారంభమైన సెప్టెంబర్ 17, 1948న బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలు ఉన్నాయా...?ఈ రోజు...వరంగల్ జిల్లా, వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో మీడియాతో కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షులు నరుకుడు వెంకటయ్య గారు మాట్లాడుతూ...సెప్టెంబర్ 17 న హైదరాబాద్ రాష్ట్రం నిజాం నిరంకుశ రాజరికి పాలనకు చేరమాగీతం పలికి భారత యూనియన్ లో విలీనం అయి ప్రజాస్వామ్య యుతంగా ప్రజాపాలన ప్రారంభమైన రోజు కావున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ సెప్టెంబర్ 17, 2024 రోజున తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం గా నిర్వహించాలని చెప్పి రాష్ట్ర వ్యాప్తంగా నిన్నటి రోజున ప్రజాపాలన దినోత్సవం జరుపుకోవడం జరిగిందని తెలిపారు.అందులో భాగంగానే నిన్నటి రోజున తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం-2024 ను పురస్కరించుకొని నియోజకవర్గ కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంప్ అఫీస్ నందు ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు గారు జాతీయ పథకాన్ని ఎగురావేసి జాతీయ గీతాన్ని ఆలపించిన అనంతరం రాష్ట్ర గీతాన్ని కూడా పాడారు.అయితే బీజేపీ పార్టీలోని అగ్రవర్ణాలకు చెందిన నాయకులు మరియు బి.ఆర్.ఏస్ నాయకులు పెద్ద నాయకున్ని అది స్వయానా ఎమ్మెల్యే గారినే విమర్శిస్తే తాము కూడా పెద్ద నాయకులుగా ఎక్స్ ఫోజ్ కావాలనే దుర్బుద్ధితో చేసే విమర్శలు మానుకోవాలని నరుకుడు వెంకటయ్య గారు సూచించారు.బీజేపీ పార్టీ కేంద్రములో రెండు దపాలు చేసి మూడో దపాలో అడుగుపెట్టినారు,ఏ ఒక్కనాడు అధికారికంగా చేయాలని కెసిఆర్ ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేసినారా...?సీఎం రేవంత్ రెడ్డి గారి ప్రజా ప్రభుత్వంలో ప్రజాపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. 2023 లో డిసెంబర్ 7 వ,తారికున తెలంగాణ రాష్ట్రానికి మరో స్వతంత్రం వచ్చింది తెలంగాణ జాతీయ గీతాన్ని తెలంగాణ రాష్ట్రం ప్రజలకు రేవంత్ రెడ్డి సర్కార్ అంకితం చేసింది.లోకల్ బీజేపీ ,బి.ఆర్ . ఏస్.పార్టీ ల నాయకులు మాత్రం వాళ్ళ నాయకుల మెప్పు కోసమే వర్ధన్నపేట నియోజక వర్గంలో మాట్లాడుతున్నారు.ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారు బీజేపీ పార్టీ నాయకులకు ,నాయకుల కొరత ఏర్పడి ఎక్కడ చెల్లని నాయకులను బీజేపీ పార్టీలోకి తీసుకున్నారు వచ్చే స్థానిక ఎన్నికల్లో ఈ నియోజకవర్గంలోనే కాదు ,రాష్ట్రములో ఎక్కడ కూడా ఒక్క సీటు వచ్చే పరిస్థితి లేదు కాబట్టి వారు ఉనికి కోసమే మాట్లాడుతున్నారు.అసలు బీజేపీకి అభ్యర్థుల కొరత ఉంది.అదేవిధంగా బి. ఆర్ .ఎస్ పార్టీ నాయకులు ఏమి తోచని పరిస్థితిలో ఉన్నారు ఇలా దిగజారుడు పరిస్థితిలో ఉన్న బీజేపీ %డ% బిఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులా...? మా ఎమ్మెల్యే ని విమర్శించేది మరోసారి మా నాయకుడు ఎమ్మెల్యే నాగరాజు విషయంలో చిల్లర,మల్లారగా మాట్లాడితే ఉరుకునే ప్రసక్తేలేదు దళిత సమాజ అగ్రహానికి గురికాక తప్పదు కబర్దార్ బిజెపి , బిఆర్ఎస్ నాయకుల్లారా అని హెచ్చరించారు.ఈ కార్యక్రమములో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మల్లేపా క సమ్మయ్య, వర్ధన్నపేట ఎస్సీ సెల్ టౌన్ ప్రసిడెంట్ చేరుపెల్లి బాబు, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు ఐత ప్రవీణ్, ఎస్సీ సెల్ నియోజకవర్గ కార్యదర్శి జనగాం చంద్రమొగిలి,ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి కొండేటి మధుకర్, ఎస్సీ సెల్ మండల అధికార ప్రతినిధి కందికా ఏళ్ళశ్వామి లు పాల్గొన్నారు.



# రుణమాఫీ పేరుతో రైతులను నిండా ముంచిన కాంగ్రెస్ సర్కార్

**- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు**




**తొలి అక్షరం/పర్వతగిరి, సెప్టెంబర్ 18:** వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలోని IOB బ్యాంక్‌కు మాజీ మంత్రి ఎర్రబెల్లి స్వయానా వెళ్లి తమ శాఖ రుణమాఫీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. IOB పరిధిలో 600 మంది రైతులు 6 కోట్ల రూపాయల రుణం తీసుకుంటే కేవలం 200 మంది రైతులకే కోటి 30 లక్షల రూపాయలు మాత్రమే రుణమాఫీ అమలు అయ్యిందని బ్యాంకు సిబ్బంది తెలిపారు. వెంటనే జిల్లా కలెక్టర్ ఫోన్ చేసి పర్వతగిరి మండల రైతులకు పూర్తిగా అన్యాయం జరిగిందని వెంటనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కి రైతుల పక్షాన విన్నవించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ రైతు రుణమాఫీ అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో రైతన్నలను మోసగించడం తప్ప ఆచరణలో మాత్రం అమలు చేయలేదని అన్నారు. రైతుబంధుకు రాం..రాం.. చెప్పి రైతు రుణమాఫీ పేరుతో అనేక ఆంక్షలు విధించి రైతులను అరిగోస పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని రైతన్నలకు సూచించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గంటకో మాట, పూటకో మాట రోజుకో మాట మాట్లాడుతూ ప్రజా పాలన పేరుతో హామీలు ఇచ్చి రైతులను, ప్రజలను,సబ్బండ వర్గాలను మోసగిస్తున్నాడని అన్నారు.కనీసం అవగాహన లేకుండా ముఖ్యమంత్రి, మంత్రులు తలా తోక లేకుండా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టివేస్తున్నారని దుయ్యబడ్డారు. రాష్ట్రంలో సాగునీరు,తాగునీరు లేకుండా తెలంగాణ రాష్ట్రంను ఆగం చేస్తున్నారని మండిపడ్డారు. రుణమాఫీ కానీ రైతులకు భారత రాష్ట్ర సమితి పక్షాన అండగా నిలబడుతుందని రైతులకు హామీ ఇచ్చారు.మాజీ మంత్రి వెంట బి అర్ ఎస్ పార్టీ మండల కన్వీనర్ ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు మాజీ ఎంపీటీసీ లు మాడుగుల రాజు కర్మిల్ల మోహన్ రావు మాజీ సర్పంచ్ లు గోనె సంపత్ చిన్నపాక శ్రీనివాస్ ఏర్పుల శ్రీనివాస్ అమడగాని రాజు బానోత్ వెంకన్న మాజీ బి అర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రంగు కుమార్ మండల సీనియర్ నాయకులు మట్టపెల్లి చిన్న మాధవరావు చింతల శ్రీనివాస్ మండల రైతు విభాగం అధ్యక్షుడు బాల్లే వెంకట్రాజ్ గౌడ్ యూత్ విభాగం అధ్యక్షుడు బూర శ్యామ్ గౌడ్ మహిళా విభాగం అధ్యక్షురాలు బరిగేల విజయ సోషల్ మీడియా కన్వీనర్ బోట్ల భాస్కర్ నాయకులు కొండ వెంకన్న రంగు కుమార్ (పర్టి లైజర్) అదొండ బిక్షపతి చిరుత విజయ్ బానొత్ బాలు దేవేందర్ బాసాని బిక్షపతి, దొమ్మటి రాజు కందికట్ల ప్రవీణ్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# మంగళవారం సాయి నగర్ రాజా గణపతి నిమర్జనం

**- శ్రీ రామాంజనేయ దళ్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు నేషనల్ బేడ (బుడగ) జంగం రిజర్వేషన్ పోరాట సమాఖ్య సంఘం నేషనల్ జనరల్ సెక్రెటరీ పత్తి లక్ష్మణ్**




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో (సాంబ), సెప్టెంబర్ 18:** తొర్రూర్ మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలోని సాయినగర్ రాజా గణపతి నవరాత్రి ఉత్సవాల్లో మంగళవారం చివరి రోజు నిమజ్జనం సందర్భంగా శ్రీరామాంజనేయ దళ్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు నేషనల్ బేడ (బుడగ) జంగం రిజర్వేషన్ పోరాట సమాఖ్య సంఘం నేషనల్ జనరల్ సెక్రెటరీ పత్తి లక్ష్మణ్ ఆధ్వర్యంలో వారి బృందం పత్తి లక్ష్మణ్ ఆహ్వానం మేరకు తొలి అక్షరం తెలుగు దినపత్రిక రిపోర్టర్ పస్తం సాంబ వినాయకుని దర్శించు కున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అయోధ్య బాల రాముడు రూపంలో వినాయకుని ప్రతిష్టించారు అని వారి సాయినగర్ రాజా గణపతి టీంను అభినందించారు.ఈ కార్యక్రమంలో పేర్ల శ్రీనాథ్, తూర్పాటి సుబ్రహ్మణ్యం, బేడ (బుడగ)జంగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ ఒడికి చేరిన గణనాథులు

**- పిండిప్రోలు గ్రామంలో కోడళ్ళ బజారులో పిట్టల రాధమ్మ ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ శోభాయాత్ర**



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 18:** వినాయక చవితి సందర్భంగా మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో కోడళ్ళ బజార్లో పిట్టల రాధమ్మ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక నిమజ్జనం అంగరంగ వైభవంగా తొమ్మిది రోజులు ఎంతో భక్తి శ్రద్ధలతో భక్తులు పూజలు నిర్వహించి కుంకుమ పూజలు దీపాల అలంకరణ అన్నదానాలు నిర్వహించి నవరాత్రి నవరాత్రులు మండపాల వద్ద మహిళలు చిన్నారులు ఆటపాటలతో కన్నుల పండగ సాగిన గణేష్ ఉత్సవాలు నవరాత్రులు ముగియటంతో సోమవారం గణనాథులను గంగమ్మ ఒడికి చేర్చారు. మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో కోడళ్ళ బజారు లో పిట్టల రాధమ్మ ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ శోభాయాత్ర నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణేష్ దీవెనలతో ప్రజలంతా సుఖశాంతులతో సిరిసంపదలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు ప్రతి సంవత్సరం గణేష్ ఉత్సవాలను పిండిప్రోలు కోడళ్ళ పిట్టల రాధమ్మ ఆధ్వర్యంలో బజార్లో గ్రామంలో ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. శోభాయాత్రలో గ్రామంలో డీజే సప్పులతో యువకుల ఆటపాటలతో గ్రామంలో సందడి నెలకొంది ఈ కార్యక్రమంలో దొనగడ్డ వీరబాబు దొనగడ్డ రమ పిట్టల వెంకటేష్ పులు గుజ్జు మేకల భాగ్యమ్మ పులు గుజ్జు శ్రీనివాస్ పులిగుజ్జు వీరన్న జడిగల కాంతారావు పెరుగు విష్ణు గోకినపల్లి వెంకన్న పులు గుజ్జు మల్లయ్య పులు గుజ్జు నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## మీడియా అకాడమీ చైర్మన్‌ని కలిసిన జర్నలిస్టులు క్రాంతికుమార్, జగన్



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబర్18:** తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ ని వారి చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసిన సీనియర్ జర్నలిస్టు క్రాంతికుమార్ ప్రజా పక్షం న్యూస్ రిపోర్టర్ జగన్,తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి తో వివిధ రకాల జర్నలిస్టుల సమస్యల గురించి అలాగే అక్రిడేషన్ ఇండ్ల సమస్యల గురించి వారితో చర్చించడం జరిగింది. రాష్ట్రంలో వివిధ రకాల జిల్లా పరిధిలో ఉండే జర్నలిస్టుల సమస్యల గురించి వారికి విన్నపించడం జరిగింది. అర్హులైన జర్నలిస్టులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా తగిన న్యాయం చేస్తామని మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాసరెడ్డి సానుకూలంగా స్పందించడం జరిగింది.

## ఘనంగా ఆత్మీయ బదిలీపై వెళ్లిన వేడుకలు



**తొలి అక్షరం/నరసింహుల పేట, సెప్టెంబర్ 18:** మండలంలోని పడమటిగూడెం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు సమావేశంను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరేందర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ బదిలీ పై వెళ్లిన లింగా నాయక్ , వెంకటేశ్వర్లు, కల్పన, రాములు సేవలను కొనియాడుతూ విద్యాబుద్ధులు నేర్పి ఉన్నత స్థానంలో ఉండేటట్లు తీర్చిదిద్దిన వారు అమూల్యమైన తమ సేవలను అందించారని అన్నారు. పాఠశాల బృందం మరియు ఉపాధ్యాయ బృందం , అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ అందరు కలిసి బదిలీపై వెళ్లిన ఇటువంటి ఉపాధ్యాయుని , ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పూర్ణచందర్ ,మురళీధర్ , శేఖర్ తిరుపతి , వెంకన్న మరియు సీఆర్పీలు రవి , శేషు కుమార్ , విద్యార్థులు పాల్గొన్నారు.

## గణేష్ లడ్డు వేలం పాట రూ.43616



**తొలిఅక్షరం/పర్వతగిరి, సెప్టెంబర్ 18:** పర్వతగిరి మండలం జమాల్ పురం గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహి ంచిన ఘననాధుని లడ్డును 43616/- రూ బండి సమ్మయ్య దక్కించుకోవడం జరిగింది. ఆయన సంతోషం వ్యక్తం చేశారు.యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## హుజురాబాద్‌లో మంత్రికి ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ కార్యకర్తలు...

**తొలి అక్షరం/హుజూరాబాద్, సెప్టెంబర్ 18:** హుజురాబాద్లో పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కు ,మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఘన స్వాగతం పలికిన హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్,ారీగా హాజరైన హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు హుజురాబాద్ జమ్మికుంట లో ఇటీవల మరణించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించిన పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ,మంత్రి పొన్నం ప్రభాకర్, CWC సభ్యులు గిడుగు రుద్రరాజు సమ్మిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.వారి కుటుంబానికి పార్టీ తరపున అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

